# ఏయూలో ఐఐఎం విద్యార్థుల స్వచ్ఛ భారత్



తుప్పలు తొలగించి కుప్ప పెడుతున్న విద్యార్థులు

**ఎంవీపీ కాలనీ:** విశాఖపట్నంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) విద్యార్థులు ఆదివారం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 'స్వచ్ఛ భారత్' కార్యక్రమం నిర్వహించారు. మానవ వనరుల మంత్రిత్వశాఖ మార్గదర్శకత్వంలో 'స్వచ్ఛతా పక్వాడా' పక్షోత్సవాలలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఐఐఎం ప్రాంగణంతోపాటు ఏయూ సెంట్రల్ క్యాంటీన్ పరిసరాల్లోని తుప్పలు, పనికిరాని మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. తొలగించిన చెత్తాచెదారాన్ని పాలిథిన్ సంచుల్లోకి సేకరించి తరలించారు.

ఆంధ్రజ్యోతి Mon, 11 September 2017
epaper.andhrajyothy.com//c/22028191